# ఒడిపోలేదులే! - by సునీల్ దొడ్డపనేని

Back Home
ఈ పేజీని పంపండి

ఒడిపోలేదులే నువ్వు, ఏడకి పోవొద్దులే నువ్వు
కష్టాలని తోడనుకుని,
నష్టాలని వాడుకుని
ముందుకు నువు పోవాలి,
అనుకున్నది సాధించాలి <ఒడిపోలేదులే>

అసితర సాధ్యం నీ ధ్యేయం,
కాదులే అది అపహాస్యం
కత్తి కొనల కరుకుదనాన్ని గుండె లోతుల్లో సింపుకో,
అడ్డు వచ్చిన అడ్డంకులని అడ్డంగా దునుముకుంటూ సాగిపో,
అసాధ్యం ఏమిలేదుగా నువ్వు సాధించాలనుకుంటే
పట్టుదలే ప్రాణంగా నువ్వు అడుగు ముందుకు వేస్తుంటే <ఒడిపోలేదులే>

ఎవరికి ఎవరు ఎవరిక్కడ
హితులు సన్నిహితులు ఎవరున్నారు నీకిక్కడ
ఒడిపోయానంటే ఓదారుస్తున్నామంటారు
గాయాన్ని మరింత హేయం చేసి ఆనందిస్తుంటారు
ఆ బాధనే మందనుకో, నీ ఆశల తీరాన్నందుకో
నీ యుక్తినే నీ శక్తనుకో, సంధించిన శరమై సాగిపో <ఒడిపోలేదులే>

కాలము కలిసి రాలేదని మూలన కూర్చోకు సుమా
మూలము సరిచేసి గురి చూసి కొట్టుమా
కార్యము ఘనకార్యమైన చెయ్యక తప్పని పని ఇది
తప్పుకుని తప్పించుకుందామన్నా తప్పని తరుణ మిది
నీ దురదృష్టాన్నే అదృష్టమనుకో, నీ కృషే నీ పెట్టుబడి తెలుసుకో
ఆకాశాన్నే హద్దుగా చేసుకో, చుక్కల్నే దిక్కులుగా ఎంచి సాగిపో <ఒడిపోలేదులే>

---

మీ సూచనలు, అభిప్రాయాలు రచయిత సునీల్ దొడ్డపనేని కి తెలియచేయండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి